క్లుప్తంగా

వృద్ధులకు దుస్తుల పంపిణీ



వర్ని (మోస్రా): ఎన్ఆర్ఐ అవుట్‌లెట్ సాఫ్ట్ సంస్థ వ్యవస్థాపకుడు నరసింహారావు మండలంలోని చింతకుంట గ్రామంలో ఉన్న అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు సోమవారం చీరలు, పంచలు, పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమం నిర్వాహకులు బాలగంగాధర్, వీరేశం, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



బాల్కొండ: శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ముప్కాల్ మండల కేంద్రంలో నిర్మించిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను సోమవారం వైభవంగా నిర్వహించారు. విగ్రహాలను ఊరేగించిన అనంతరం ప్రతిష్ఠాపన చేశారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. శాలి శాహన సంఘ సభ్యులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం



బాల్కొండ: నాగ్‌పూర్‌లో ఇంజినీరింగ్ చదువుతున్న మెండోరా మండలం పోచంపాడ్‌కు చెందిన స్వాతికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి రూ.25వేల ఆర్థికసాయం చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులు స్వాతి తల్లి సునీతకు సోమవారం నగదును అందజేశారు. ఇంజినీరింగ్ ఫైనలియర్ చదువుతున్న స్వాతి.. ఫీజు చెల్లించేందుకు డబ్బులు లేకపోవడంతో సునీల్‌రెడ్డిని ఫోన్‌లో సంప్రదించింది. ఆయన వెంటనే స్పందించి ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఆరు గ్యారంటీలు అందించాలి



ఆర్మూర్‌టౌన్: అర్హులందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఆరు గ్యారంటీ పథకాలను అందించాలని సీపీఎం జిల్లా మాజీ కార్యదర్శి పెద్ది వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఆర్మూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆర్మూర్ ఏరియా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్లు లేని పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను అందించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం ఆర్మూర్ ఏరియా కార్యదర్శి పల్లపు వెంకటేశ్, సభ్యులు కొండ గంగాధర్, కూతాడి ఎల్లయ్య, సాయిలు, బామండ్ల రవి, సదమస్తుల అశోక్, నాగరాజు పాల్గొన్నారు.

గుణాత్మక విద్య అందించాలి

నిజామాబాద్‌నాగారం:ఉపాధ్యాయులు గుణాత్మక విద్యను బోధించాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ పేర్కొన్నారు.వినాయక్‌నగర్‌లోని సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయనమాట్లాడారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కోరారు.ప్రధాన కార్యదర్శి వేములశేఖర్,గణేష్ తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బైపాస్ రోడ్ లోగల డాక్టర్స్ కాలనీ నూతన కార్యవర్గంను సోమవారం ఎన్నుకున్నట్లు కాలనీ అధ్యక్షుడు పడకంటి రాము తెలిపారు. ఉపాధ్యక్షుడిగా గనిశెట్టి రాములు, జనరల్ సెక్రెటరీగా అంకం విద్యాసాగర్, జాయింట్ సెక్రెటరీగా తలపాటి చెన్నారావు, క్యాషియర్‌గా పాతూరు భరణి క్రిష్ణ, ఎక్జిక్యూటివ్ మెంబర్స్‌గా గంగోని మోహన్, నిచ్చెంగ్ సంతోష్, ఎలిగేటి గంగాధర్, అడ్వైసర్లుగా మర్నేని కిషన్‌రావు, మిసరి సురేందర్, కొట్టూర్ మహేందర్, చెరుకు రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్రశాఖ వార్షిక క్యాలెండర్‌ను స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అంజయ్య, దానయ్య, రాష్ట్ర గౌర వ అధ్యక్షుడు మోతి సాయన్న తదితరులు పాల్గొన్నారు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి)లోగల కిసాన్ మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్‌లో క్యాలెండర్‌ను సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లో..



జానకంపేట్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ..



ముప్కాల్ మండలం వేంపల్లిలో డ్రోన్‌పంప్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెర్కిట్/రుద్రూర్/ఎడపల్లి/బాల్కొండ/బోధన్ టౌన్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు. ఆయా ప్రాంతాల్లో సోమవారం 'మా సంకల్పం - వికసిత భారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు క్యాలెండర్లను ఆవిష్కరించారు. రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి సౌమ్య మాట్లాడుతూ.. రైతులు ఏడాదికి ఒకసారి కిసాన్ క్రెడిట్ పథకం ద్వారా రూ.6వేలు పొందవచ్చని తెలిపారు. 2018 డిసెంబర్ నాటికి పట్టాపాస్‌పుస్తకం ఉన్న రైతులు పథకానికి అర్హులన్నారు. ఆయుష్మాన్ భారత్‌పథకం ద్వారా 13రకాల వ్యాధులకు చికిత్స పొందవచ్చని తెలిపారు. ఎంపీడీవో బాలగంగాధర్, సర్పంచ్ గంగామణి ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు. ఎడపల్లి మండలం జానకంపేట్, ముప్కాల్ మండల కేంద్రంలో అధికారులు క్యాలెండర్లను ఆవిష్కరించారు. వేంపల్లిలో డ్రోన్ పంప్ వినియోగంపై అవగాహన కల్పించారు. జానకంపేట్‌లో ఎంపీటీసీ మంద సంజీవ్, ఉప సర్పంచ్ విజయ్, ఉప్పు సురేశ్, ముప్కాల్‌లో సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ఎంపీటీసీ పద్మ, వైద్య సిబ్బంది, వేంపల్లిలో సర్పంచ్ జక్క మల్లుబాయి, ఉపసర్పంచ్ జక్క గంగాధర్, గ్రామస్తులు పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పట్టణవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ తోపాటు పీఎం ఆవాస్ యోజన తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు సారిక, ఆశవర్కర్లు, గ్యాస్ ఏజెన్సీ యజమానులు నర్సయ్య, ఆది నారాయణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు. ఆలూర్ మండలం మచ్చర్లలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దోళ్ల గంగారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో హరికృష్ణ, ఎంఈవో రాజగంగారాం, మండల పశు సంవర్ధక శాఖ అధికారి లక్కం ప్రభాకర్, బీజేపీ ఆలూర్ మండల అధ్యక్షుడు కొత్తూర్ గిరీశ్ తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌లో బీపీ చెక్ చేస్తున్న వైద్యాధికారి విద్య



ముప్కాల్‌లో వికసిత్ భారత్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఘనంగా సంతమల్లన్న జాతర

వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్‌లో సంతమల్లన్న జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. అంక్సాపూర్ గ్రామస్తులతోపాటు ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మండలాలు, దూర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు సంతమల్లన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూజారులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం రాత్రి ప్రత్యేక పూజల అనంతరం గ్రామం నుంచి డప్పువాయిద్యాలతో రథాన్ని గుట్టకు తీసుకెళ్లారు. అర్ధరాత్రి సంతమల్లన్న, మండాలమ్మ కల్యాణాన్ని జరిపించారు. జాతర కార్యక్రమాల్లో సోమవారం మధ్యాహ్నం డప్పులు వాయిస్తూ వైభవోపేతంగా గుట్టపైన ఆలయం నుంచి కింద ఉన్న రథం వద్దకు సంతమల్లన్న హోమాలను తీసుకువచ్చి బలిహారణం నిర్వహించారు. అనంతరం గుట్టచుట్టూ రథోత్సవాన్ని నిర్వహించారు. సంతమల్లన్న దీవెలనను కోరుతూ గ్రామస్తులు, యువకులు రథాన్ని లాగారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ రవి, నాయకులు దేగాం రాములు, మిట్టపల్లి మహిపాల్, పెద్ద మల్లారెడ్డి, పొరుటి గంగయ్య, నేరేళ్ల రాజేశ్వర్, కొంతం దేవన్న తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



జాతరలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ఆర్థికసాయం అందజేత

ఇందల్వాయి: మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన గూండ్ల సాయిలు సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి అంత్యక్రియల నిమిత్తం మాజీ ఎంపీపీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి రూ.10వేలను బాధిత కుటుంబానికి అందించారు. సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి, గ్రామస్తులు ఉన్నారు.

ఘనంగా న్యూఇయర్ వేడుకలు



పిప్రి చర్చిలో చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న పాస్టర్ శేఖర్ ఇడ్విన్

పెర్కిట్/వేల్పూర్/బాల్కొండ/నందిపేట్: 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి కేకలు కట్ చేయడంతోపాటు ఆటపాటల్లో మునిగితేలారు. సోమవారం ఉదయం నుంచి ఆలయాలు కిటకిటలాడాయి. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు కేక్‌లు కట్ చేశారు. పలు చర్చిల్లో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఆర్మూర్ మండలం పిప్రిలోని ఎల్ షద్దాయ్ చర్చిలో పాస్టర్ జీ శేఖర్ ఇడ్విన్ చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేశారు. పడగల్, వేల్పూర్‌లోని సీఎస్ఐ చర్చిల్లో, జాన్కంపేట్ ఐబీసీ, పచ్చలనడ్కుడ, మోతె, అక్లూర్‌లోని జీసెస్ గాస్పల్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు చేశారు. నందిపేటలోని మున్నా చర్చిలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాస్టర్ ప్రశాంత్‌రాజు సందేశం వినిపించారు.



నందిపేట చర్చిలో సందేశం ఇస్తున్న పాస్టర్ ప్రశాంత్‌రాజ్



ముప్కాల్ మండల కేంద్రంలో పూజలు చేస్తున్న భక్తులు



వేల్పూర్ మండలం జాన్కంపేట్ ఐబీసీ చర్చిలో నృత్యం చేస్తున్న చిన్నారులు

ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారంపల్లి గంగాధర్ అధికారులను కోరారు. డొంకేశ్వర్ మండలంలో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆధార్ తప్పనిసరి కావడంతో ఆధార్ కేంద్రం అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధికారులు డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

రైల్వేస్టేషన్‌ను పునర్నిర్మించాలి

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి మండలంలో రైల్వే స్టేషన్‌ను పునర్నిర్మించడంతోపాటు ప్రయాణికుల సౌకర్యార్థం శక్కర్‌నగర్‌లో రైళ్ల ఆపాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుమ్ముల గంగాధర్ ఆధ్వర్యంలో సోమవారం రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. మండలం నుంచి అనేక మంది హైదరాబాద్, మహారాష్ట్ర ప్రాంతాలకు వెళ్తుంటారన్నారు. రైల్వే స్టేషన్‌ను పునర్నిర్మించి సౌకర్యాలు కల్పించాలని కోరారు. రైల్వే అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు అందజేసినా స్పందించడం లేదన్నారు. ఎంపీ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. దీక్షలో షేక్ నసీర్, మల్లేశ్, కే రవి, నారాయణ. సిద్ధ పోశెట్టి, వైద్యనాథ్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



బోధన్‌టౌన్ (బోధన్): బోధన్ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయల్ ఆధ్వర్యంలో సీఎస్ఐ చర్చిలో 110 మంది పేదలకు సోమవారం అన్నదానం చేశారు. అనంతరం బదిలీపై వెళ్లనున్న పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రవి, ప్రభాకర్, జ్యోతిరాజ్, సందీప్, దాస్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

భీమా కోరేగావ్ అమరులకు నివాళులు



ఆర్మూర్‌లో నివాళులర్పిస్తున్న దళితసంఘాల నాయకులు

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్: భీమా కోరేగావ్ అమరవీరులకు ఆర్మూర్, రుద్రూర్‌లో దళితసంఘాల నాయకులు సోమవారం నివాళులర్పించారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో అమరవీరుల స్తూపాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న, ఆల్ మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రదీప్, ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు మూగ ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు గుమ్మడి చంద్రయ్య, పింజ అశోక్, వికాస్, జంగం అశోక్ తదితరులు పాల్గొన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ అమరులకు నివాళులర్పించారు. అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు సుంకరి గణేశ్, ఉపాధ్యక్షుడు జక్కు భాస్కర్, కార్యదర్శి దాసరి శ్యామ్, బండారి సాయిలు, గైని వెంకట్, గైని సాయిబాబా, గైని పెద్ద సాయిలు, బండారి చరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయానికి భక్తులు సోమవారం పోటెత్తారు. నూతన సంవత్సరం తొలిరోజు, సోమవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భారత్‌గ్యాస్ మేనేజర్ సుమన్ దంపతులు శివాలయంలో అభిషేకం, రామాలయంలో సత్యనారాయణ పూజ నిర్వహించారు. సిద్ధులగుట్టపై ఉంటున్న నందీశ్వర మహారాజ్‌కు పాద పూజ చేశారు. భక్తులు ఆలయ పరిసరాల్లో స్వామివారి పల్లకీసేవ నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలతోపాటు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. కమిటీ సభ్యులు బి సుమన్, పీసీ గంగారెడ్డి, గంగాకిషన్, నక్కల లక్ష్మణ్, మల్లయ్య, మీనాచందు, అయ్యప్ప శ్రీనివాస్, బొండ్ల ఆనంద్, భక్తులు పాల్గొన్నారు.

ప్రజాగ్రహానికి గురికాక తప్పదు



ఖలీల్‌వాడి: ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చని ఏ ప్రభుత్వమైనా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ నేత సుధాకర్ పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం 32 కాలేజీలు ఏర్పాటు చేసే బదులు ఫేక్ ప్రచారాన్ని తిప్పుకొట్టేందుకు 32 యూట్యూబ్ ఛానల్‌ను పెట్టాల్సింది అంటూ ట్విట్టర్లో కేటీఆర్ షేర్ చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతోనే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రజాగ్రహానికి గురైందన్నారు. నాయకులు రంజిత్, ఇమ్రాన్ ఆలీ, ఆనంద్ పాల్గొన్నారు

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – బద్మాష్ గాళ్లకు..(తెలుగు) -12.25
హాయ్‌నాన్న(తెలుగు)- 3.15
ఉమాపతి(తెలుగు)- 6.30, డంకీ (హిందీ)- 10.00

స్క్రీన్-2 – సలార్ (తెలుగు)- 11.00, 2.35, 6.10, 9.45

స్క్రీన్-3 – డెవిల్(తెలుగు) - 12.00, 3.10, 6.20, 9.30

స్క్రీన్-4 – సలార్ (తెలుగు) - 12.15, 10.10
బాబుల్‌గమ్ - 3.50, 7.00

ఉత్తమ న్యూస్ రీడర్‌కు సన్మానం

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో సోమవారం లలిత కళాతోరణం 21వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్తమ న్యూస్ రీడర్‌గా జమాల్‌పూర్ ప్రియాంకను హైకోర్టు జడ్జి సుధ సన్మానించారు. జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కూతురు ప్రియాంక ఓ ఛానెల్‌లో గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తోంది.

అయోధ్య అక్షింతల శోభాయాత్ర



రుద్రూర్ మండలం రాయకూర్‌లో శోభాయాత్ర



నవీపేట మండల కేంద్రంలో..

నవీపేట/రుద్రూర్ : అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశానికి నవీపేట మండల కేంద్రంలో, రుద్రూర్ మండలం రాయకూర్‌లో సోమవారం ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో కలశాలకు స్వాగతం పలికారు. ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు.

బాసరలో అర్బన్ ఎమ్మెల్యే పూజలు



ఎమ్మెల్యేలను ఆశీర్వదిస్తున్న నరేంద్రాచార్య స్వామి

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సోమవారం బాసర సరస్వతీ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు ఆయనను ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేసి, సన్మానించారు.

నరేంద్రచార్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే..

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సోమవారం జుక్కల్‌లో నరేంద్రాచార్య స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను స్వామి వారు కొనియాడారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక పడిపూజ



బాల్కొండ: మండల కేంద్రంలో సోమవారం సామూహిక మహాపడిపూజను అయ్యప్ప భక్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, అయ్యప్పస్వాములకు అభిషేకం చేశారు. 18 మెట్ల పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శరణుఘోష, అయ్యప్ప గీతాలతో మండల కేంద్రం మార్మోగింది. గురుస్వాములు రమణ, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.